# రేపటి కథ

డి. వెంకట్రామయ్య

తన అనుమానం నిజమో కాదో తేల్చుకుందామని డాక్టరు దగ్గరకెళ్ళి పరీక్ష చేయించుకుంది — సులోచన.

నిజమే. నెల తప్పింది.

సులోచనకింకా పెళ్ళి కాలేదు.

* * *

సులోచనకి కడుపొచ్చినందుకు లేడీ డాక్టర్ చాలా సంతోషించింది. తను సంతోషిస్తున్న సంగతి సులోచన ముందు ప్రకటించింది; అభినందించింది.




"ఇదే మొదటిసారనుకుంటాను ...." అంది.

అవునని తల వూపింది సులోచన.

సులోచనకి మొదట కడుపొచ్చినందుకు లేదా మొదటి కడుపొచ్చిన సులోచన తన దగ్గరకొచ్చినందుకు డాక్టర్ మరీ సంతోషించింది.

"మొదటిసారి చాలా జాగ్రత్తగా వుండాలమ్మా... మంచి ఆహారం తీసుకోవాలి.... మందులు బాగావాడాలి....వారం పదిరోజుల

# వేయిరేకుల ఉదయ పుష్పం

కొందరు
ఉదయానికి అడ్డంగా నుంచుంటారు
తమ దెయ్యపు నీడలు కీర్తించుకుంటూ
అరచేతుల్తో అరుణ కిరణాల్ని అటమెయ్యాలనుకుంటారు

మరికొందరు
లేతలేత కిరణాల కాంచన కాంతుల్లో
లోకం స్నానమాడాలని తపనపడిపోతారు

బయట పడీ పడలేని ఉదయాల్ని
తమ బుజాల్తో బలంగా ఎత్తిలోకంలోకి విసిరేస్తారు
వెలుగు విత్తనాల్ని విచ్చలవిడిగా చల్లేస్తారు

కొందరు ఉదయాల్ని పీక్కు తింటారు
కాపీనపు జంతువుల్లా తమ కుటుంబానికే దాచుకుంటారు
కొందరు సముద్రంపై ఉమ్మేస్తారు
అకాలాల్లో అక్కడే కాలకృత్యాలు తీర్చుకుంటారు
ఉదయాల్ని పీకి తమ రహస్య జీవితాల్లో పాతరేస్తారు
తామే ఉదయాల కధిపతులుగా గుర్తింపబడాలని
ఉదయాల ముఖాలపై మేకులు కొడతారు
చిందిన రక్తాన్ని చందనంగా వర్ణిస్తారు
గోళ్ళతో ఉదయాల గొంతులు నులిమేస్తారు
వేళ్ళతో ప్రశాంతత పూయించామని ప్రకటిస్తారు
గోరీల గోతుల స్మశానాన్ని
గోగణంతో నిండిన భూమిగా అభివర్ణిస్తారు

మరి కొందరు
మరణం నుంచి మనిషిని రక్షించే మనస్సులు
అంతమంది జీవితాల్లోనూ ఉదయాన్ని
వికసించే వేయిరేకుల పద్మంగా పుష్పిస్తారు
బండరాళ్ళతో నిండిన కాలాన్ని
గుండె చప్పుళ్ళ చరిత్రగా మలుస్తారు.

—నగ్నముని

కొకసారైనా వచ్చి పరీక్ష చేయించుకుంటూ వుండు ' అని, పరీక్ష చేసినందుకు పాతిక రూపాయల ఫీజు అందుకుంటూ ఉచితంగా సలహా ఇచ్చింది డాక్టరు.

తనకి కడుపొస్తే డాక్టర్ కంత ఆనందమెందుకో అప్పుడు కాస్త అర్థమైంది సులోచనకి.

"కాన్పుకి కూడా నువ్వెక్కడికీ వెళ్ళాల్సిన పనిలేదమ్మా....నా నర్సింగ్ హోమ్ లోనే చేస్తాను ..నీకేం భయంలేదు చాలా సంతోషమమ్మా..." అని మరోసారి సంతోషం ప్రకటించి "నీతోపాటు మీవారొచ్చారా? ఏరీ.. వచ్చినటు లేరే..... అయితే వెంటనే ఇంటికెళ్ళి ఈ శుభవార్త మీ వారికి చెప్పు ... అన్నట్టు మీ వారేం చేస్తారమ్మా?" అని ముద్దు ముదుగానూ, సిగ్గుపడుతూనూ అడిగింది డాక్టరు.

సులోచన సిగ్గుపడలేదు.

"మా వారేమీ చెయ్యరు...నా కసలు పెళ్ళికాలేదు .... అవసరమైనప్పుడల్లా మీ దగ్గరకొస్తూ వుంటాను.. థాంక్ ..."- అని- "ఆ' అని ఆశ్చర్యంతో నోరు తెరిచిన డాకరింకా తేరుకోకముందే గబగబా అక్కణ్ణించి బయటికి నడిచింది.

* * *

అక్కణ్ణించి బస్సుదాకా నడిచినంతసేపూ. బస్సులో ఇంటిదాకా ప్రయాణం చేసినంతసేపూ. సులోచన మనసులోకి ఆలోచనలు అనేకమొచ్చాయి.

కొన్ని సందేహాలూ కొన్ని సంకోచాలూ మరికొన్ని భయాలూ కూడా ఆ ఆలోచనల్లో వున్నాయి. కాని - అన్నిటికీ మించిన ఆమె ధైర్యమూ, పట్టుదల, ఆత్మవిశ్వాసమూ ఆ ఆలోచనలన్నిటినీ అణగదొక్కేశాయి.

బస్సు దిగి, ఇంటికి చేరి. తన గదిలోకెళ్ళి తైటువేసి, తలుపు మూసి. మంచం మీద పడుకుని, కళ్ళు మూసుకుని ఒక నిట్టూర్పు విడిచినప్పుడు కూడా సులోచన గుండెలో ఎంతమాత్రమూ దడ లేదు. కంటిలో తడి లేదు?

* * *

ఆ నగరంలో సులోచనకి నా అన్నవాళ్ళెవరూ లేరు. చిన్న ఉద్యోగముంది. అద్దెకు తీసుకున్న రెండు గదుల ఇల్లుంది. ఆ ఇంట్లో రెండోగదిలో సుకుమారి అని

మరో అమ్మాయి వుంది. ఆ అమ్మాయి కూడా సులోచనతో పాటే పనిచేస్తుంది. ఆ అమ్మాయికీ పెళ్ళికాలేదు.

ఆ నగరంలో లేకపోయినా, అక్కడికి యాభై మైళ్ళ దూరానవున్న ఒక పల్లెటూళ్ళో సులోచనకి తల్లీ, తండ్రీ, ఒక చెల్లెలూ వున్నారు. తిండికీ బట్టకీ వాళ్ళు సులోచనమీదే ఆధారపడి బతుకుతున్నారు.

* * *

సుకుమారి పేరులోనేగాని ఆమె శరీరంలో ఎంత మాత్రమూ సౌకుమార్యం లేదు. మనసులో ప్రవర్తనలో అంత కంటే లేదు:

సుకుమారి మొహం గుండ్రంగా వుంటుంది. కళ్ళు గుండ్రంగా వుంటాయి. నోరు గుండ్రంగా వుంటుంది. అసలామె శరీరం మొత్తం గుండ్రంగానే వుంటుంది. ఎంత గుండ్రంగా వుంటుందంటే — చీర మరీ అంత బిగుతుగా కట్టకుండా పైపైన చుడితే ఆమె శరీరంలో ఏభాగం ఎక్కడుందో త్వరగా చెప్పటం కష్టం. సుకుమారి ఇంకా కుమారిగానే వుండటానిగ్గల కారణాల్లో బహుశా ఇది ముఖ్యమైంది.



"దీపావళి శోభ"

చిత్రం : జి. సుధాకర్‌రావు, గుంటూరు

ఒకనాటి ఉదయం ఆఫీసుకి బయల్దేరడానికి మరో అరగంట ఆలస్యముందనగా అందుకు సన్నాహాలేమీ చెయ్యకుండా, బాత్‌రూమ్‌లో కూర్చుని అదేపనిగా వాంతులు చేసుకుంటున్న సులోచనమీద సుకుమారి దుర్లోచనాలు పడ్డాయి.

అనుమానం ముందుపుట్టి సుకుమారి ఆ తర్వాత పుట్టింది. ఇటీవల సులోచన శరీరంలో కొద్ది కొద్దిగా కానవస్తున్న మార్పులన్నీ కనిపెట్టి చూస్తున్న సుకుమారి అనుమానం ఆవేళ గట్టిపడింది.

సులోచన పక్కనచేరి, "అదేమిటోయ్ అలా వున్నావు, ఇదేమిటోయ్ ఇలా వాంతులు చేసుకుంటున్నావు?" అని అడిగింది.

సులోచన మాట్లాడలేదు. సుకుమారి విడిచిపెట్టలేదు. ఏమీ ఎరగనట్టుగా, ఎక్కడలేని స్నేహమూ వొలకబోస్తూ కొన్ని సందేహాలు వెలిబుచ్చి, ఆ తర్వాత కొన్ని ప్రశ్నలు వేసింది. చివరికి—


# S. V. S. ENGINEERING WORKS

ENGINEERS & CONTRACTORS

*Partners* : **KOLLU SUBBA RAO & OTHERS**

C. S. T. No. 3227 A. P. G. S. T. R. C. No. G. M. B. 1760



Phone : **254**

**Jagannadhapuram,**

**MACHILIPATNAM**

*Manufacturers of :*

1. **Modern heavy piston type rubber roll shellers**
2. **Pady cleaners**
3. **Cones**
4. **Shellers**
5. **Separators**

"అదేమిటోయ్ సులోచనా, నా దగ్గరకూడా ఇలా దాస్తావ్? ఇన్నాళ్ళబట్టీ మనిద్దరం ఫ్రెండ్స్మి కాదోయ్; నాతో చెప్పటాని కేమిటోయ్; నీకు కష్టమొస్తే నాకొచ్చి నట్టు కాదుటోయ్; అదేమిటో చెప్తే నీ కష్టం నేను పంచుకోనటోయ్....." అంది.

అదేమిటో చెప్పింది సులోచన. "నా కిప్పుడు పెద్ద కష్టమేమీ రాలేదు గాని, కడు పొచ్చింది. కావాలంటే నువ్వు కూడా అచ్చంగా చేయించుకోవచ్చు గాని. నా కడుపు పంచుకోవటం కష్టం"—అంది.

సుకుమారికి ముచ్చెమటలు పోశాయి. సులోచనని వదిలేసి తనొక్కతే ఆఫీసు కెళ్ళిపోయింది.

స్నేహితురాలి కష్టం పంచుకుందామని ఆ తర్వాత కూడా చాలాసార్లు ఆమె చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

"పెళ్ళి కాకుండా కడుపొస్తే ఎలా గోయ్?" - అని అనుచితమైన ఆందోళన వెలిబుచ్చి.

---

లండన్ మెడికల్ కాలేజి ప్రొఫెసర్లలో ఒకాయనను, రాజ వైద్యునిగా నియమించారు. ఆయన ఆ విషయాన్ని క్లాసులో నల్లబల్లమీద ప్రస్ఫుటంగా వ్రాశాడు. మరునాడు ఆయన క్లాసుకి వచ్చేసరికి క్రిందటి రోజు వ్రాసిన దానికి దిగువన "రాజు గారిని భగవంతుడు రక్షించుగాక" అన్న బ్రిటిషు జాతీయ గీతంలోని ప్రథమ చరణం రాసివుంది.

---

"పోనీ ఎబార్షన్ చేయించుకోవచ్చు గదోయ్' అని వుచితమైన సలహా ఇచ్చింది - చాలాసార్లు.

"కావాలంటే నాకు తెలిసిన డాక్టరొకావిడుంది. నేను తీసుకెళ్ళి ఎబార్షన్ చేయిస్తానోయ్" అని, అభయం కూడా ఇచ్చింది.

* * *

"నేను చెయించుకోను... ...." అంది సులోచన. చివరి కొకనాడు - "నీ ధోరణి నాకేమీ నచ్చలేదోయ్. నీతో కలిసి వుంటుంటే నాకుకూడా మాట వస్తోందోయ్ నేను వేరే వెళ్ళిపోతానోయ్........" అంది సుకుమారి.

మంచిది. వెళ్ళి రమ్మంది సులోచన. సుకుమారి వెళ్ళిపోయింది. సులోచన ఒక్కతే మిగిలింది; ఆమెకా ఇంట్లో ఒక్కగదే మిగిలింది.

* * *

సులోచన వుండే నగరం నించి ఆమె తల్లిదండ్రులుండే పల్లెటూరికి వార్తా ప్రసారానికున్న సాధనాలు చాలాతక్కువ. కనీసం ఆ వూళ్ళో పోస్టాఫీసన్నా లేదు. కాని—సులోచనకి కడుపొచ్చిన సంగతి ఆమె తల్లిదండ్రులకి చాలా క్షేమంగానూ


దీపావళి శుభాకాంక్షలతో

గ్రామ్స్ : COOL - WELL    ఫోను : 22955

లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్

CALGAS    VOLTAS

స్టేషన్ రోడ్, గుంటూరు-522 001

ఆథరైజుడ్ డీలర్సు :

కాల్‌గాస్, వోల్టాస్ వోపర్ రిఫ్రిజిరేటర్స్, ఎయిర్-కండిషనర్సు, వాటర్ కూలర్సు, ఉషా, క్రాంప్టన్ ఫాన్సు, ప్రెస్టేజ్ ప్రెజర్ కుక్కర్స్, మరియు ఎలక్ట్రిక్ మిక్సర్సు, క్రోమ్‌లైటు స్టీల్‌ఫోల్డింగ్ చైర్సు

(SALES & SERVICES)

డీలర్సు : గుల్‌మార్గ్ ఎయిర్ కూలర్స్, సన్‌ఫ్లో వాటర్ హీటర్స్, ఫోమ్‌బెడ్సు, ఇనుప బీరువాలు, స్టైన్‌లెస్‌స్టీల్ సామగ్రి వగైరాలు.

సమస్త ఆధునిక గృహోపకరణములు సులభ వాయిదాలలో మీ సొంతము చేసుకొనుటకు ఈనాడే మమ్ములను సంప్రదించండి!!

మా కొత్త షో రూమును దర్శించండి.

అతి వివరంగానూ అత్యంత శీఘ్రంగానూ అనేకమారు అందజేయబడింది.

ఒకనాడు సులోచన ఆఫీసు నుంచి ఇంటికి తిరిగొచ్చేసరికి- ఆమె తండ్రీ, చెల్లెలూ వచ్చి వరండాలో కూరుని వున్నారు అప్పని చూసీ చూడగానే కావిలించుకుని బావురుమంది సులోచన చెల్లెలు. కూతుర్ని చూసిచూడగానే నోటికొచ్చి నట్లలా తిట్టాడు - తండ్రి ఆ తర్వాత ఆయనా ఏడ్చినంత పనిచేశాడు.

"వాడెవడో చెప్పవే.. వెళ్ళి కాళ్ళా వేళ్ళా పడయినా సరే తీసుకొచ్చి, పెళ్ళి చేస్తాను ..." అన్నాడు.

సులోచన చెప్పలేదు.

"పోనీ. ఇప్పటికయినా మించిపోయింది లేదు. గుట్టు చప్పుడు కాకుండా ఎక్కడికన్నా వెళ్ళి కడుపు తీయించేసుకో..." అని బతిమాలాడు.

సులోచన ఒప్పుకోలేదు.

ముసలాయన విసిగిపోయాడు. సరే.... నీ ఇష్టమొచ్చినట్టు చావు.. మేమూ చచ్చామనుకో.... ఇక నీకూ మాకూ



దీప సుందరి

చిత్రం : టి. వి. యస్. మూర్తి. తెనాలి-1

సంబంధమేమీ లేదు.... ఆకలితో మాడి చావనైనా చస్తాం, అడుక్కునయినా తింటాంగాని, ఇక నీ సంపాదన మాకు పైసా అక్కర్లేదు. నువ్వు పంపనక్కర్లేదు.' అని రాత్రి పది గంటల వేళ కాఫీ నీళ్ళయినా ముట్టకుండా చిన్న కూతుర్ని తీసుకుని తిరుగు ప్రయాణం కట్టాడు.

వెళ్ళేముందు అప్పని కావలించుకుని వెక్కి ఏడ్చింది—సులోచన చెల్లెలు

"నేనూ బస్సుదాకా వస్తాను నాన్నా.."

అంది సులోచన తండ్రి ఒప్పుకోలేదు. "ఇంకొక్క క్షణం కూడా నీ మొహం నేను చూడను...' అని వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత వారం రోజులకి సులోచన మామూలుగా యింటికి పంపిన మనియార్డర్ తిరిగొచ్చింది. ఆ తర్వాత కొన్నాళ్ళకి - ఆమె తల్లిదండ్రులు కూతురివల్ల తమకు కలిగిన అపవాదునీ అగౌరవాన్నీ భరించలేక, వూరువిడిచి మరెక్కడికో వెళ్ళిపోయారన్న వార్త వచ్చింది.

గత 25 సంవత్సరాలుగా ప్రముఖ
బ్లాక్ మేకింగ్ సంస్థగా పేరుగాంచి
మీ ఆదరాభిమానాలు చూరగొన్న

స్వతంత్ర ఎంటర్ ప్రైజెస్

అభినందనలతో

ఫోన్ : 76334
గాంధినగర్ - విజయవాడ-3

దీపావళి
శుభాకాంక్షలతో!



సెల్ టెక్స్
SEL-TEX
తామరగజ్జి ఆయింట్‌మెంట్
• ఎగ్జిమా • వత్రపు • దురదలు • పొక్కులు • చలిపగుళ్ళు • మొటిమలు
PHARMA-MEDICO (INDIA) PVT. LTD.
BOMBAY-60-NB

ఏజెంట్లు :
సిటీ ఫార్మా
డిస్ట్రిబ్యూటర్సు,
భావనారాయణ వీధి,
విజయవాడ-1
(ఆం. ప్ర.)

సులోచన కిప్పుడు ఎక్కడా ఎవరూ లేరు.

*   *   *

సులోచన పనిచేసే ఆఫీసులో సుకుమారి లాంటి వాళ్ళే మరి కొందరున్నారు

వాళ్ళంతా కూడా సులోచన గురించి ముందు చాటుగానూ ఆ తర్వాత బాహాటంగానూ నానా మాటలూ అనుకున్నారు నానా మాటలూ అన్నారు. కొందరు ఎప్పుడు? ఎలా? ఎవరు? అన్న ఆసక్తి ప్రకటించారు "అయ్యోపాపం ఇప్పుడెలా అని కొందరు సానుభూతి వెలిబుచ్చారు. "ఇప్పటికీ మించిపోయిందిలేదు .... ఎబార్షన్ చేయించేసుకో .... " అని మళ్ళీ కొందరు సలహా ఇచ్చారు.

సులోచన ఏ సలహాలూ వినలేదు-ఎవరి మాటలకీ చలించలేదు.

సులోచనకి ఆరు మాసాలు దాటాయి. ఆఫీసంతా గగ్గోలెత్తిపోయింది. ఎవరినీ లెక్కచెయ్యక, ఎవరి మాటలూ వినక కనీసం ఒక్కసారి తన కష్టం చెప్పుకుని ఏడవనయినా ఏడవక, ఎంత మాత్రమూ చలించక దేవతో దయ్యమో నన్నట్టుగా తిరిగే సులోచనని మరింకెవరూ భరించలేకపోయారు. ఎదటే వెక్కిరించారు. వేళాకోళం చేశారు: ఎదురుగానే తిట్టారు. ఎడంగా తప్పించుకు తిరిగారు.

సులోచన అందుకెంత మాత్రమూ బాధపడలేదు, భయపడలేదు.

ఒకనాడు మధ్యాహ్నం ఆఫీసు మానేజర్ సులోచనని తన గదిలోకి పిలిపించాడు.

మేనేజర్ కెదురుగా నిలబడి, ఏమిటన్నట్టుగా చూసింది సులోచన.

"చూడమ్మాయ్, నీవల్ల ఆఫీసుకి చాలా చెడ్డపేరు వచ్చేసింది... నీలాంటి వాళ్ళని చూసి మిగతావాళ్ళు కూడా చెడిపోయే ప్రమాదం వుంది....అంచేత ఇక మీదట నువ్విక్కడ పని చెయ్యటానికి వీల్లేదు మరెక్కడన్నా చూసుకో. నువ్వు రేపట్నించీ మరింక రానక్కర్లేదు...." అన్నాడు మేనేజరు.

"రేపటిదాకా ఎందుకు. ఇప్పుడే వెళ్ళిపోతాను.... నాకు రావలసిన జీతమూ, ప్రావిడెంట్ ఫండూ అన్నీ లెక్కగట్టి వెంటనే ఇప్పించండి...." అని వెంటనే బయటికి నడిచింది సులోచన.


ఆమె ఉద్యోగం పోయింది.

*   *   *

సులోచనకి నిండు నెలలు వచ్చాయి. అప్పటికే చాలా రోజులుగా, ఎదురుగానూ చాటుగానూ నానా మాటలూ అంటున్న ఇంటి యజమానురాలు ఆవేళ పొద్దున్నే వచ్చి -" ఇదిగో చూడు పాపా; నిన్ను చూస్తే ఇవ్వాళో రేపో కనేట్టుగా వున్నావు. దిక్కులేని దానివిగదా అని. ఇన్నాళ్ళూ చూసీ చూడనట్టుగా వూరుకున్నాం నువ్వింట్లో కనటానికి మాత్రం వీల్లేదు..తక్షణం ఖాళీచేసి మరెక్కడన్నా చూసుకో.... మా యింట్లో పెళ్ళి కావలసిన ఆడపిల్లలున్నారు.... నీలాంటి నీతి మాలినదాన్ని ఇంట్లో పెట్టుకుంటే ఇక మా పరువు దక్కదు...." అని హెచ్చరించి వెళ్ళింది,

---

శామ్యూల్ పెపీస్ అనే ప్రఖ్యాత ఆంగ్లేయుడు విస్తారమైన తన గ్రంథాలయాన్ని కేంబ్రిడ్జిలోని మెగ్డలీన్ కాలేజికి దత్తం చేస్తూ వీలునామాలో "ఒక్క పుస్తకం పోతే చాలు ఆ గ్రంథాలయం ట్రినిటీ కాలేజికి అప్పగించివేయాలి" అని వ్రాశాడు. ఆయన మొదట ట్రినిటీ కాలేజిలో చేరి తర్వాత మెగ్డలీన్ కాలేజికి మారాడట. ప్రతి సంవత్సరం, ఆ విల్లుననుసరించి ట్రినిటీ కాలేజి అధికారులు మెగ్డలీన్ కాలేజికి, పెపీస్ గ్రంథాలయాన్ని స్వాధీనం చేసుకోవటానికి వెడుతూ ఉంటారు. కాని ఇంతవరకూ వారికా అదృష్టం కలగలేదు. కారణం మెగ్డలీన్ కాలేజి అధికారులు, ఆ గ్రంథాలయంలోని పుస్తకాలను ఎవరికీ అందకుండా బీరువాలలో పెట్టి తాళాలు వేసి పూజిస్తూ ఉండటమే.




సులోచన ఇంటివాళ్ళ పరువు దక్కించింది. ఆ సాయంత్రమే గది ఖాళీ చేసి, ఆ ఇంట్లో పనిమనిషిగా పనిచేసే రంగమ్మ వెంటవెళ్ళి మురికివాడగా పేర్కొనబడే ఒక ప్రాంతంలో, ఒక చిన్న గుడిసె అద్దెకు తీసుకుని అందులో చేరింది.

మురికివాడలో వుండేవాళ్ళకి పరువు మర్యాదలంతగా వుండవు

అంచేత అక్కడ సులోచన గురించి అంతగా ఎవరూ పట్టించుకోలేదు.

* * *

రాత్రి పది గంటలయింది,

సులోచన ఆ పేళంతా అన్నం తిన లేదు. అసలు లేచి వంట చేసుకునే శక్తి లేకపోయింది. మొన్నెపదో తెచ్చుకున్న బ్రెడ్ తిందామనుకుంది గాని అది సయించలేదు. అయినా ఆకలిగా నూ లేదు. కడుపంతా నిండుగా వున్నటనిపించింది. కాసిని మంచినీళ్ళు తాగిపడుకుంది.

నిద్రరావటం లేదు.

చాపమీద వెల్లికిలా పడుకుని, గుడిసె కప్పుకేసి తదేకంగా చూస్తున్న సులోచన మొహాన అతి చిన్న నవ్వొకటి అరక్షణం పాటు వెలిగింది.

ఆమెకి సుబ్బారావు గుర్తుకొచ్చాడు. అతన్ని తను కోరిన కోరిక గుర్తొచ్చింది.

* * *

దేవతో దయ్యమో తెలీనంత నిశ్చలంగా వుండే సులోచనకి కూడా మనిషికుండే ఆశలూ కోరికలూ కొన్నయినా వున్నాయి. సులోచన కూడా మనిషే.

సులోచన సుబ్బారావుని ప్రేమించింది. సుబ్బారావు సులోచన వుండే వీధికి పక్క వీధిలో వుండేవాడు. ఇప్పుడు లేడు. ఇప్పుడసలు ఆ ఊళ్ళోనే లేడు.

వాళ్ళిదరికీ ఏదో ఒక సందర్భంలో పరిచయమైంది. సులోచన సుబ్బారావుని ఆకర్షించింది. సుబ్బారావు సులోచనకి ఎందుకోగాని ఎంతగానో నచ్చాడు. అంచేత వాళ్ళిద్దరూ పరస్పరం ప్రేమించుకున్నారు.

"నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను సులోచనా...." అన్నాడు సుబ్బారావొకనాడు. "చేసుకో... నేను వద్దన్నానా" అంది సులోచన.

ఆ తర్వాత అదేమాట అనేక మార్లన్నాడు సుబ్బారావు. ఆ పైన కథ కాస్త వేగంగా నడిచింది.

ఒకనాటిసాయంత్రం పబ్లిక్‌పార్కులో పెద్దపెటుగా సులోచనతో ఒకమూల కూర్చున్న సుబ్బారావు - వున్నట్టుండి, ఏడుపు మొహంపెట్టి, సులోచన రెండు చేతులూ పుచ్చుకుని "నన్ను క్షమించు


## మీ అభిరుచికి తగిన కొత్త పుస్తకాలు

బొమ్మ హేమాదేవి రచనలు :

- మహానంద 6-00
- మనస్విని 6-00
- భోగమందు 7-00
- సంసార బంధం 8-00

పవని నిర్మల ప్రభావతి రచనలు:

- వాకిగిళ్ళ లోగిలి 6-00
- దారులూ-గమ్యాలూ 6-00

ఆలేటి నాగమణి రచనలు :

- తిరిగిరాని వెలు 6-00
- అర్చన 8-00
- పేయింగ్ గెస్ట్ 8-00
- ఛాయ 8-00
- అన్నపూర్ణ 6-00
- ఆదది 6-00

- పరిహారం —పోల్కంపల్లి శాంతాదేవి 6-00
- కర్మసాక్షి —'వంశీ' 8-00
- జీవన సమరం —మేఘశ్యామ్ 10-00

వి. పి. పి. పద్ధతి లేదు. 25 రూ॥లకు పైబడి కొన్నవారికి పోస్టేజి ఉచితం.

నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్ • విజయవాడ-2

సులోచనా, నేను నిన్ను పెళ్ళి చేసుకోలేను...."-అన్నాడు. ఆ తర్వాత కాస్సేపటికి అందుగ్గల కారణాలు చెప్పాడు. నేను నిన్ను చేసుకుంటే మా మేనమామ కూతురు నిద్రమాత్రలు మింగుతుందన్నాడు. మా అమ్మ బావిలో దూకుతుందన్నాడు. మా నాన్న ఆస్తిలో పైసావాటా ఇవ్వ దన్నాడు. నాకొచ్చే ఒక మంచి వుద్యోగం రాకుండా పోతుందన్నాడు. అయినవాళ్ళందర్నీ విడిచి నేను బతకలేనన్నాడు. ఇంకా సవాలక్ష కారణాలు చెప్పాడు. అన్నీ చెప్పి — మరోసారి— "నన్ను క్షమించు సులోచనా...." అన్నాడు.

సులోచన సుబ్బారావుని క్షమించింది. ఆ తర్వాత మరో నెల రోజులకి సుబ్బారావు మేనమామ కూతుర్ని పెళ్ళి చేసుకుని. మేనమామ ఇప్పించిన ఉద్యోగం చేసుకోడానికి ఆ నగరం విడిచి వెళ్ళిపోయాడు.

అతనలా వెళ్ళిపోడానికి కొన్ని రోజుల ముందు సులోచన సుబ్బారావుని తన గదికి పిలిచింది. పిలిచి, కూర్చోబెట్టి, కాఫీ ఇచ్చి "సుబ్బారావ్, నేను నిన్ను ప్రేమించాను ... పెళ్ళి చేసుకుందామనుకున్నాను. కాని నువ్వు నాకు దక్కలేదు.... అయినా నిన్ను నేను మర్చిపోలేను. నిన్ను కాకుండా మరొకర్ని పెళ్ళిచేసుకోలేను.... నువ్వు నాకు కావాలి... పెళ్ళి చేసుకోపోతేపోనీ.. నీమీద నాకు కోపమేమీ లేదు. కాని ఒక కోరిక వుంది....అది తీర్చు....నాకొక బిడ్డ నివ్వు... నిన్ను పెళ్ళిచేసుకోలేక పోయినా నీ బిడ్డని కంటాను....కని పెంచుతాను.... ఆ విధంగా నాకు కొంత తృప్తి కలుగుతుంది .... నాకు తల్లిని కావాలనుంది... నీ బిడ్డకి తల్లిని కావాలనుంది.... ఇది ప్రేమనుకో, పిచ్చనుకో, మరేమయినా అనుకో .... నాకు మాత్రం నువ్వు లేకపోతే నీ బిడ్డయినా కావాలి... ఆ తర్వాత నా బ్రతుకేమవుతుందో నని ఆలోచించకు. భయపడకు.... నాకేమీ ఫర్వాలేదు.... నాకే భయమూ లేదు.... రా...." అంది.

సుబ్బారావు ముందు నిర్ఘాంతపోయాడు, ఆ తర్వాత వణికిపోయాడు. ఏమాత్రమూ చలనం లేకుండా ఒక వింత కాంతితో వెలిగిపోతున్న సులోచన మొహం రెప్ప వెయ్యకుండా చూసి, ఆ తర్వాత కాస్త స్థిమితపడ్డాడు.

సులోచన కోరిక నెరివేరింది.

సులోచనకి నొప్పులొచ్చాయి. చాపమీద బాధతో మెలికలు తిరిగిపోతూ, శక్తినంతా కూడగట్టుకుని "రంగమ్మా" అని పిలిచింది. రంగమ్మ వచ్చాక "ఎవరినైనా మంత్రసానిని పిలువు రంగమ్మా" అని చెప్పి కళ్ళు మూసుకుంది. అమ్మా. అయ్యో అని మాత్రం అనలేదు. రంగమ్మ కంగారుగా బయటకు పరుగెత్తింది. ★

---

(అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో ప్రపంచమంతటా స్త్రీ స్వేచ్ఛని కోరే వారంతా వెలిబుచ్చిన కోరికల్లో – పెళ్ళి కాకుండా తల్లులైన ఆడవాళ్ళకీ, వాళ్ళ బిడ్డలకీ సమాజంలో సరైన స్థానం లభించాలన్నది ఒకటి. ఆ కోరిక ఈ కథా రచనకి ప్రేరణ.)

—రచయిత

---


# ఏపి - సిడ్కో

## చిన్న పరిశ్రమకు పెద్ద నేస్తం

### ఈ క్రింది సహాయాలను లభ్యం చేస్తుంది.

* మా స్వయం ఉపాధి కల్పన పథకాల క్రింద మీకు స్వయం ఉపాధిని కల్పిస్తుంది.
* స్వయం ఉపాధి కల్పన రంగంలో మార్గదర్శకులం. ఖమ్మం, కడప, ఒంగోలు, కర్నూలు, అనంతపురం, తిరుపతిలలో స్వయం ఉపాధి పారిశ్రామిక వాటికలను మేము ప్రారంభిస్తున్నాము.
* ఉదారమైన అద్దె కొనుగోలు పద్ధతిపై విద్యావంతులైన నిరుద్యోగులు 5% మాత్రం చెల్లించి రెండు లక్షల వరకు పెట్టుబడితో చిన్న తరహా పరిశ్రమల స్థాపనకై దాఖలు చేసే ప్రతిపాదనల విషయంలో తోడ్పాటు.
* ప్రభుత్వ, పాక్షిక ప్రభుత్వ సంస్థలకు మీ ఉత్పత్తుల విక్రయం విషయంలో మేము మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తాము.

దయచేసి సంప్రదించండి.

**ఆంధ్రప్రదేశ్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్**

5-10-174, ఫతే మైదాన్ రోడ్, హైదరాబాద్-500 004.

టెలెక్స్ : 271 టెలిఫోను : 35311 (4 లైన్లు)